



అర్జున్
# సమాచారం
PRGI NO: TGTEL/25/A5314
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్








నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | మంగళవారం 14, జులై 2026 | సంపుటి :1 సంచిక : 191 | పేజీలు : 8 , వెల.2.00





ఇరాన్ హిట్‌లిస్ట్‌లో 13 మంది

## ప్రపంచ నేతలు.. ట్రంప్, నెతన్యాహు

ఇరాన్‌లో అతివాద వైఖరికి పేరుగాంచిన హమ్‌షహ్రీ పత్రిక ప్రచురించిన ఒక కథనం అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో పాటు మొత్తం 13 మంది విదేశీ రాజకీయ నాయకుల చిత్రాలను ఉంచి, వారిని ప్రతీకార లక్ష్యాలుగా పేర్కొంది. ఈ పరిణామం ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న పరిస్థితులను మరింత వేడెక్కించింది

2



జమ్మూకశ్మీర్ సీఎంపై రూ.100

## కోట్ల పరువు నష్టం దావా వేస్తామంటూ నోటీసులు

రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిస్తూ జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు భారతీయ జనతా పార్టీ (దీజీూ) లీగల్ నోటీసు పంపింది. తమ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఒమర్ అబ్దుల్లా కొద్ది రోజుల క్రితం చేసిన ఆరోపణలే ఈ వివాదానికి కారణం.కొద్ది రోజుల క్రితం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, 'మా పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలను బీజేపీ ప్రతినిధులు ప్రలోభపెట్టారు.

2



ఆ ఆలయాల్లో కూడా అక్రమాలు..

## కేసీ వేణుగోపాల్ షాకింగ్ కామెంట్స్



పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు

# బ్యాంకుగా చూశారు

- వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చాం
- మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల-2
- సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని ఈ నిర్ణయం
- సింగరేణిని బీఆర్ఎస్, కాంగ్రెస్ దోచుకుంటున్నాయి
- గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారు
- సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు'

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు(సోమవారం) కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల-2 అని తెలిపారు.

సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు.సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు.

2 లో..



షాబాద్ ఘటనకు

## సీఎం రేవంత్ వైఫల్యమే కారణం

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి ఫైర్ అయ్యారు. ఈరోజు(సోమవారం) నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ూ×= పై అవగాహన సదస్సుకు మాజీ మంత్రి హాజరై మాట్లాడారు. షాబాద్‌లో ఆరుగురి హత్య ఘటనకు సీఎం రేవంత్ వైఫల్యమే కారణమని ఆరోపించారు. రాజకీయాల కోసం పోలీసులను వాడుకుంటున్నారని వ్యాఖ్యానించారు. సైకోను అరెస్ట్ చేసి ఉంటే ఈ హత్యలు జరిగేవి కాదు కదా అని ప్రశ్నించారు.



2

శుభాంశు శుక్లాను

## యువత ఆదర్శంగా తీసుకోవాలి: సజ్జనార్

భారత వైమానిక దళానికి చెందిన గ్రూప్ కెప్టెన్, వ్యోమగామి శుభాంశు శుక్లాను దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ (ఎఎవతీఝఝస జూ ఝయిఝఖతీ) పిలుపునిచ్చారు. 41 ఏళ్ల విరామం తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన భారతీయుడిగా శుభాంశు శుక్లా చరిత్ర సృష్టించారని కొనియాడారు.



2




## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

2



## బనకచర్ల పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం.. తెలంగాణ అభ్యర్థనకు తిరస్కరణ

2

# పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారు

వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చాం

మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల-2

సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని ఈ నిర్ణయం

సింగరేణిని బీఆర్ఎస్, కాంగ్రెస్ దోచుకుంటున్నాయి

గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారు

సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు’

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

భద్రాద్రి, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి



సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు(సోమవారం) కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల-2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు.సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు. కాంగ్రెస్ అక్రమంగా కేటాయించిన మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని.. బొగ్గు గనులను పారదర్శకంగా కేటాయించాలని స్పష్టం చేసిందని తెలిపారు. సింగరేణిలో కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. సింగరేణిలో బొగ్గు మాయమైందని కేటీఆర్, హరీశ్ లేఖలు రాసినట్లు చెప్పారు. ‘సింగరేణి అంశంలో కేంద్రం తలదూర్చదని మీకు తెలియదా? మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు సింగరేణి డబ్బు ఖర్చు చేస్తారా? సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు’ అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారని వ్యాఖ్యానించారు. సింగరేణికి చేసిన మేలు ఏమిటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌పై మాత్రం కేసీఆర్ మాట్లాడలేదన్నారు. సింగరేణిలో ఏం జరిగినా కేంద్రాన్ని సంప్రదించడం లేదన్నారు. సింగరేణిపై కేంద్రం పెత్తనం ఉండదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఇరాన్ హిట్‌లిస్ట్‌లో 13 మంది ప్రపంచ నేతలు.. ట్రంప్, నెతన్యాహు, మెలోనీ..

అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఇరాన్‌లో అతివాద వైఖరికి పేరుగాంచిన హమ్‌షహ్రీ పత్రిక ప్రచురించిన ఒక కథనం అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో పాటు మొత్తం 13 మంది విదేశీ రాజకీయ నాయకుల చిత్రాలను ఉంచి, వారిని ప్రతీకార లక్ష్యాలుగా పేర్కొంది. ఈ పరిణామం ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న పరిస్థితులను మరింత వేడెక్కించిందిఆ పత్రిక ప్రచురించిన రివేంజ్ లిస్ట్‌లో డొనాల్డ్ ట్రంప్, బెంజమిన్ నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో పాటు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తదితరుల పేర్లు ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారం తప్పదనే సందేశంతో ఈ పోస్టర్‌ను ప్రచురించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం నేపథ్యంలో ఆయా దేశాల భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయని, దౌత్యపరంగా కూడా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాయని అంతర్జాతీయ మీడియాలో వార్తా కథనాలు వచ్చాయి. మరోవైపు అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఈ జాబితా మరింత రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. తనను హత్య చేసేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోందని ట్రంప్ ఇప్పటికే పలుసార్లు ఆరోపించిన సంగతి తెలిసిందే.

## జమ్మూకశ్మీర్ సీఎంపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామంటూ నోటీసులు

అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిస్తూ జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు భారతీయ జనతా పార్టీ (దీజీూ) లీగల్ నోటీసు పంపింది. తమ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఒమర్ అబ్దుల్లా కొద్ది రోజుల క్రితం చేసిన ఆరోపణలే ఈ వివాదానికి కారణం.కొద్ది రోజుల క్రితం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, ‘మా పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలను బీజేపీ ప్రతినిధులు ప్రలోభపెట్టారు. రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు నగదు, మంత్రి పదవులు ఇస్తామని ఆశచూపారు. అలాగే తమ పార్టీలో జాయిన్ అయితే జమ్మూ కశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని చెప్పారు’ అని ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ‘ఆపరేషన్ లోటస్’ తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు ఒమర్ అబ్దుల్లా ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది పేర్కొన్నారు (జీుఎఎబ ఖుంష్ర్తఎఅతీ జూశీశ్రీ‌ఓఅఎం). తమపై చేసిన ఆరోపణలకు వెంటనే ఆధారాలు చూపాలని, లేకపోతే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత బీజేపీ తరఫున ఒమర్ అబ్దుల్లాకు అధికారిక లీగల్ నోటీసు పంపారు. ఆరోపణలను నిరూపించలేకపోతే లేదా బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రూ.100 కోట్ల పరువు నష్టం దావా దాఖలు చేస్తామని నోటీసులో పేర్కొన్నారు.

## ఆ ఆలయాల్లో కూడా అక్రమాలు.. కేసీ వేణుగోపాల్ షాకింగ్ కామెంట్స్

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

రామమందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. రామాలయ విరాళాల దొంగతనంపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (=ూ) క్షమాపణలు చెప్పడం ఈ శతాబ్దపు అతిపెద్ద హాస్యాస్పదంగా ఉందని.. దీనికి బాధ్యులైన వారే ఇప్పుడు క్షమాపణలు కోరుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ తరహా విరాళాల అవకతవకలు కేవలం అయోధ్యకే పరిమితం కాలేదని, బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల్లో కూడా ఇలాంటి అక్రమాలు జరిగినట్లు నివేదికలు వస్తున్నాయని తెలిపారు. ఈ భారీ విరాళాల కుంభకోణంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే సుప్రీంకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఒక ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించాలని కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేశారు.

## షాబాద్ ఘటనకు సీఎం రేవంత్ వైఫల్యమే కారణం: హరీశ్‌రావు

నారాయణఖేడ్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి


సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి ఫైర్ అయ్యారు. ఈరోజు(సోమవారం) నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ూ×= పై అవగాహన సదస్సుకు మాజీ మంత్రి హాజరై మాట్లాడారు. షాబాద్‌లో ఆరుగురి హత్య ఘటనకు సీఎం రేవంత్ వైఫల్యమే కారణమని ఆరోపించారు. రాజకీయాల కోసం పోలీసులను వాడుకుంటున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు చిన్న పోస్టు పెడితే సాయంత్రానికి అరెస్ట్ చేస్తున్నారని.. సైకోను అరెస్ట్ చేసి ఉంటే ఈ హత్యలు జరిగేవి కాదు కదా అని ప్రశ్నించారు. రేవంత్ హయాంలో ఆడపిల్లల తల్లిదండ్రులు భయపడే పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి అన్నారు. షాబాద్ కిల్లర్‌ను రేవంత్ సన్నిహితుడే పోక్సో కేసు నుంచి కాపాడారని ఆరోపించారు. రేవంత్ సన్నిహితుడు పోలీసులకు రూ.20 లక్షల లంచం ఇచ్చి రాజ్‌కుమార్‌ను కాపాడారన్నారు. పోలీసులు రేపిస్ట్‌తో కలిసి మద్యం తాగారని మండిపడ్డారు. పోలీసులు అరెస్ట్ చేయకుండా 45 రోజులు ఆలస్యం చేస్తే బెయిల్‌పై వచ్చి హత్యలు చేశాడని ఫైర్ అయ్యారు. పోలీసులను ల్యాండ్ సెటిల్‌మెంట్లకు వాడుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.



## శుభాంశు శుక్లాను యువత ఆదర్శంగా తీసుకోవాలి: సజ్జనార్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

భారత వైమానిక దళానికి చెందిన గ్రూప్ కెప్టెన్, వ్యోమగామి శుభాంశు శుక్లాను దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ (ుఎఎవతీఝఘఎ జూ ుఝయిఝఅఝతీ) పిలుపునిచ్చారు. 41 ఏళ్ల విరామం తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన భారతీయుడిగా శుభాంశు శుక్లా చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో కలామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శుభాంశు శుక్లా రచించిన ‘ద సెకండ్ ఆర్బిట్’ పుస్తకాన్ని సజ్జనార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడారు.




శుభాంశు శుక్లా కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు..

ూఇఅశీఎ-4 మిషన్‌లో పైలట్‌గా పాల్గొని శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారని సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. ఆయన రచించిన ‘ద సెకండ్ ఆర్బిట్’ పుస్తకంలో అంతరిక్ష యాత్రలో ఎదురైన అనుభవాలు, సవాళ్లను పొందుపరిచారని తెలిపారు. శుభాంశు శుక్లా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని సీపీ సజ్జనార్ ఆకాంక్షించారు.

### యువత కోసం ఈ పుస్తకాన్ని రచించాను: శుభాంశు శుక్లా

అంతరిక్షం వరకు తన ప్రయాణం వెనుక ఉన్న అనుభవాలను దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని రచించినట్లు శుభాంశు శుక్లా తెలిపారు. హైదరాబాద్‌లో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకుంటే ఎలాంటి లక్ష్యం అయినా సాధించవచ్చని సూచించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు శుభాంశు శుక్లా సమాధానాలు ఇచ్చారు. అంతరిక్ష యాత్రకు సంబంధించిన తన అనుభవాలను వారితో పంచుకున్నారు.

## బనకచర్ల పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం.. తెలంగాణ అభ్యర్థనకు తిరస్కరణ

న్యూఢిల్లీ,

బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు నిరాకరించింది. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ సందర్భంగా, ఈ పిటిషన్ నిబంధనలకు విరుద్ధంగా లిస్ట్ అయ్యిందంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒరిజినల్ సూట్ విషయంలో నిబంధనల ప్రకారమే విచారణకు రావాలని స్పష్టం చేసింది.రిజిస్ట్రీ రూల్స్ ప్రకారం ఇటువంటి ఒరిజినల్ సూట్ పిటిషన్‌ను ముందుగా చాంబర్ జడ్జి ముందు దాఖలు చేయాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆ ప్రక్రియ పూర్తికాకముందే ప్రతివాదులకు నోటీసులు ఇవ్వకుండా నేరుగా బెంచ్ ముందుకు విచారణకు రావడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. అయితే, అప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన వాదననూ సుప్రీంకోర్టు పట్టించుకోలేదు.

## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2026 ఫలితాలను (ు+ ుజు =వంబశ్రీం 2026) ఈరోజు (సోమవారం) మధ్యాహ్నం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేశారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఆధారంగా ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ ష్ట్రజూం:7/స్త్రవ.ఖజ్ఞశీఅశ్రీఅఅవ.ఱఅ లో చూసుకోవచ్చని తెలిపారు. ఈ ఫలితాల్లో అభ్యర్థుల మార్కులు, అర్హత తదితర వివరాలు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. జూన్ 16వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య మొత్తం పది సెషన్లలో ఈ పరీక్షలు జరిగాయి.ఈ ఏడాది టీజీ టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,53,752 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 1,15,028 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 23,623 మంది ఇన్‌సర్వీస్ టీచర్లు, 91,405 మంది ఇతర అభ్యర్థులు ఉన్నారు. మొత్తం పరీక్ష రాసిన వారిలో 50,544 మంది అభ్యర్థులు అర్హత సాధించగా, ఉత్తీర్ణత శాతం 43.94 శాతంగా నమోదైంది. కమ్యూనిటీ వారీగా చూస్తే ూ అభ్యర్థులు 51.03 శాతం అర్హతతో అగ్రస్థానంలో నిలిచారు. అనంతరం దీజ అభ్యర్థులు 40.36 శాతం, జుఔ అభ్యర్థులు 22.43 శాతం, జనరల్ కేటగిరీ అభ్యర్థులు 20.15 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈసారి పరీక్షల్లో మహిళా అభ్యర్థులు పురుషుల కంటే మెరుగైన ఫలితాలు నమోదు చేశారు. పేపర్-×లో పరీక్ష రాసిన నలుగురు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థుల్లో ఇద్దరు అర్హత సాధించారు. పేపర్-×× (మ్యాథ్స్) విభాగంలో 32,555 మంది మహిళలు హాజరుకాగా 12,495 మంది అర్హత సాధించారు. అదే విభాగంలో 11,567 మంది పురుషులు హాజరుకాగా 5,488 మంది క్వాలిఫై అయ్యారు. ఆరుగురు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థుల్లో నలుగురు అర్హత సాధించడం విశేషం. అలాగే పేపర్-×× (సోషల్ స్టడీస్) విభాగంలో 23,008 మంది మహిళలు పరీక్ష రాయగా 5,009 మంది అర్హత సాధించారు. మహిళల ఉత్తీర్ణత శాతం అన్ని విభాగాల్లోనూ మెరుగ్గా ఉండటం గమనార్హం.

## ‘పార్టీ పేరు మార్చుకున్న చరిత్ర మీకే దక్కింది’.. కేసీఆర్‌పై ఎంపీ చామల సెటైర్

హైదరాబాద్,అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టికెట్ కోసం కొడుకు పేరు మార్చిన ఘనత కేసీఆర్ ది అంటూ వ్యాఖ్యానించారు. మంత్రి పదవి రాలేదనే కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చారన్నారు. పార్టీ పెట్టి ఎలక్షన్లు, కలెక్షన్లు చేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రక్తదాహం, ధనదాహం, అధికార దాహం ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి పరిమితం చేశారన్నారు.తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఎంపీ తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి బలిదానాలకు కారణమైంది బీఆర్ఎస్ అంటూ ఆరోపించారు. పిట్ట కథలు చెప్పి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. కమీషన్లు దండుకోవడం తప్ప ఎకరానికి కూడా కేసీఆర్ నీళ్లు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. ‘పార్టీ పేరు మార్చుకున్న చరిత్ర మీకే దక్కింది’ అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి సెటైర్ విసిరారు. 2009లో కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలోకి వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులను కేసీఆర్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలూ ఒక్కటే అని.. ఈటల రాజేందర్‌ను ఎంపీగా గెలిపించింది బీఆర్ఎస్ అంటూ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు.



# ఫార్చ్యూన్ జాబితాలో నారా బ్రహ్మణి

## మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ 2026 అవార్డు అందచేత

## అభినందనలు తెలిపిన చంద్రబాబు, నారా లోకేశ్

**అమరావతి,**

హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణికి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు దక్కింది. ప్రముఖ బిజినెస్ మ్యాగజైన్ 'ఫార్చ్యూన్ ఇండియా' ప్రకటించిన మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ – 2026 జాబితాలో ఆమె చోటు సంపాదించారు. భారతదేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తల జాబితాలో బ్రాహ్మణి నిలవడం విశేషం. దిల్లీలో జరిగిన ఫార్చ్యూన్ ఇండియా 'మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ 2026' సదస్సులో బ్రాహ్మణికి ఈ అవార్డును అందజేశారు. హెరిటేజ్ ఫుడ్స్ ప్రస్థానంలో రైతుల పాత్ర ఎనలేనిదని, పాల ఉత్పత్తిలో నూతన సాంకేతికతను జోడిస్తూనే.. అన్నదాతల జీవనోపాధిని మెరుగుపరచడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా బ్రాహ్మణి స్పష్టం చేశారు. ఈ అరుదైన గుర్తింపును హెరిటేజ్ ఫుడ్స్ కుటుంబానికి, రైతులకు, సంస్థ ఉద్యోగులకు అంకిత మిస్తున్నట్లు ప్రకటించారు. తన భార్య సాధించిన ఘనతపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఫార్చ్యూన్ ఇండియా ప్రకటించిన 100 మంది అత్యంత ప్రభావవంతమైన మహిళల జాబితాలో బ్రాహ్మణి నిలవడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. ఇలాగే ప్రతిభను చాటుతూ, నాయకత్వ లక్షణాలతో మరిన్ని అవరోధాలను అధిగమించాలని ఆకాంక్షించారు. 'ఫార్చ్యూన్ ఇండియా' విడుదల చేసిన 'మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్' జాబితాలో నారా బ్రాహ్మణికి చోటు దక్కడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. బ్రాహ్మణి ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో స్థానం సంపాదించడం ఎంతో అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. ఇది ఆమె నాయకత్వం, దూరదృష్టి, అంకితభావానికి దక్కిన అరుదైన గుర్తింపని కొనియాడారు. బ్రాహ్మణి సాధించిన ఈ ఘనత యువతులకు, ముఖ్యంగా తెలుగు అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. భవిష్యత్‌లో కూడా బ్రాహ్మణి మరిన్ని విజయాలు సాధిస్తూ, కొత్త మైలురాళ్లను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తన సందేశంలో తెలిపారు.

# సాయికృష్ణ విచారణలో అడ్డంకిగా నిబంధనలు

## సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన ప్రభుత్వం

**అమరావతి,**

సాయికృష్ణ లాకప్ డెత్ కేసు విచారణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కృష్ణలంక మాజీ సీఐ నాగరాజు పోలీస్ కస్టడీపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సిట్ సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సీఐ నాగరాజు కస్టడీ విచారణపై హైకోర్టు విధించిన కఠిన నిబంధనలపై ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. నిందితుడి ట్రాన్సిట్ సమయంలో పూర్తి నిడివి వీడియో రికార్డింగ్ చేయాలన్న షరతును సిట్ అధికారులు వ్యతిరేకిస్తున్నారు. నిరంతర వీడియో నిఘా వల్ల దర్యాప్తు గోప్యత దెబ్బతినే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. సాయికృష్ణ మృతదేహం అన్వేషణ, సీన్ రికన్‌స్ట్రక్షన్‌కు హైకోర్టు కండీషన్లు అడ్డంకిగా మారాయని పేర్కొంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేసింది. నిందితుడిని ఎటువంటి కఠిన షరతులు లేకుండా విచారించేందుకు అనుమతించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది. కాగా, విజయవాడలో సంచలనం సృష్టించిన కస్టోడియల్ డెత్ కేసులో నిజాలు రాబట్టేందుకు సుప్రీంకోర్టు తీర్పు కీలకంగా మారింది. సిట్ వేసిన ఈ పిటిషన్ వచ్చే వారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# దక్షిణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

## హ్యాసంగ్ గ్రూప్ ప్రతినిధులతో లోకేశ్ సమావేశం

## కుప్పంలో ఫుట్‌వేట్ కాంపోనెంట్ తయారీ పరిశ్రమకు ఓకే

**అమరావతి**

దక్షిణ కొరియా బుసాన్‌లో హ్యాసంగ్ గ్రూప్ ప్రతినిధులతో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఏపీలో హ్యాసంగ్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఆహ్వానం పలికారు. కుప్పంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ కాంపోనెంట్ , మెటీరియల్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని లోకేశ్ సూచించారు. ఏపీలో నెక్స్ట్‌జెన్ అథ్లెటిక్ ఫుట్‌వేర్ ఆర్‌అండ్‌డీ, ఆసియా–పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కుప్పం కేంద్రంగా దక్షిణ భారత సమగ్ర ఫుట్‌వేర్ తయారీ క్లస్టర్‌కు ప్రతిపాదన చేశారు. తిరుపతిలో విడిభాగాల తయారీ, విశాఖపట్నంలో డిజైన్, లాజిస్టిక్స్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఏపీలో టైర్–1, టైర్–2 వెండర్లతో సప్లయర్ మీట్ నిర్వహించాలని హ్యాసంగ్‌కు ఆహ్వానం పలికారు. కుప్పంలో రూ.900 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ నాన్ – లెదర్ ఫుట్‌వేర్ ఎ÷–లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు హ్యాసంగ్ ప్రతినిధులు తెలిపారు. ఏడాదికి 2 కోట్ల జతల స్పోర్ట్స్ షూల తయారీ లక్ష్యంగా హ్యాసంగ్ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని ప్రతినిధులు వివరించారు. అడిడాస్ సహా గ్లోబల్ బ్రాండ్లకు క్షఇఓ సరఫరాదారుగా హ్యాసంగ్ ఉండనుందని వెల్లడించారు. తొలి దశలో ఎగుమతులు.. ఆపై దేశీయ మార్కెట్‌పై దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని హ్యాసంగ్ ప్రతినిధులు తెలిపారు. అలాగే బుసాన్‌లోని షూఆల్స్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ ఫ్యాక్టరీని మంత్రి లోకేశ్ సందర్శించారు. అధునాతన టెక్నాలజీతో బూట్ల తయారీ ప్రక్రియను పరిశీలించారు. మెడికల్ మాగ్నెటిక్ జనరేటర్లు, స్మార్ట్ చిప్‌లతో తయారయ్యే షూస్‌పై ఆసక్తి కనపరించారు. పాదాల ఆరోగ్యానికి ప్రత్యేక వైబ్రేషన్ చిప్ టెక్నాలజీని లోకేశ్ పరిశీలించారు. రక్తప్రసరణ మెరుగుదల, కండరాల అలసట తగ్గించే స్మార్ట్ ఫుట్‌వేర్ తయారీ గురించి ఆయన తెలుసుకున్నారు. 'పాదరక్షలు, షూ లేసులు, మెటల్ హార్డ్‌వేర్, అనుబంధ పరికరాల తయారీలో పేరెన్నికగన్న బూ యంగ్ గ్రూప్ సీఈవో , ప్రెసిడెంట్ డైరెక్టర్ ర్యాన్ కాంగ్, బిజినెస్ స్ట్రాటజీ ,ప్లానింగ్ మేనేజర్ మిల్లీ రిచర్డ్‌సన్‌లతో బుసాన్‌లో సమావేశ మయ్యాను. ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ గ్రూప్ పాదరక్షలు, విడిభాగాల తయారీ యూనిట్




ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను. సింగిల్ విండో విధానంలో అనుమతులతోపాటు రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక జోన్లలో కంపెనీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కనెక్టివిటీ సిద్ధంగా ఉన్నాయని వివరించాను' అని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలి

## ప్రాణహితలో నీళ్లు పారుతున్న కనిపించడం లేదా

## ఎపికి సాయం చేసేందుకే రేవంత్ మిన్నకున్నారు

## యాదాద్రి కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ మహాధర్నా

**యాదాద్రి భువనగిరి,**

కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ మహాధర్నా చేపట్టింద. జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్లే రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలన్నారు. నిరసన కార్యక్రమలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్,జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి,రాష్ట్ర నాయకులు, చింతల వెంకటేశ్వర్లు, క్యామ మల్లేష్, కల్లూరి రామచంద్రారెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కన్నెపల్లి నుంచి 93.5మీటర్ల నుంచి నీటిని ఎత్తిపోసుకొనే అవకాశమున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాణహిత జలాలను ఎత్తిపోయకుండా దిగువకు వదిలిపెడుతున్నదని మండిపడ్డారు. సీజన్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సుమారు 50టీఎంసీల జలాలను దిగువకు తరలిపోయినట్టు గణాంకాలే వెల్లడిస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఈ మూడు లిఫ్టుల వ్యవస్థను సురక్షితంగా తిరిగి వినియోగించుకోవడమే అత్యంత ముఖ్యమని వారు అన్నారు. ఎత్తిపోయడానికి నీళ్లే లేవంటూ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన గంటల్లోనే దిగువన.. పట్టిసీమ, తాడిపూడి పంపులను ఏపీ సర్కార్ ఆన్ చేసినా గుర్తించడం లేదా అని అన్నారు. తెలంగాణలో వానల్లేక పంటలు ఎండుతున్నా, మేడిగడ్డలో ప్రాణహిత వరద పారుతున్నా గోదావరి జలాలను ఎత్తిపోయడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతులురావడం లేదన్నారు. కానీ, అందివచ్చిన అవకాశంగా చంద్రబాబు సర్కార్ మాత్రం నీటిని లిఫ్ట్ చేయడం ప్రారంభించింది. ఆంధ్రాకు నీళు పారించేందుకే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని అన్నారు. పట్టిసీమకు గోదావరిని పంపేందుకే ఇక్కడ పట్టించుకోవడం లేదా అని నిలదీసారు. రేవంత్ సర్కార్ తీరుతో ప్రాణహిత జలాలు తెలంగాణకు కాకుండా పోతున్నాయి. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయకుండా దిగువకు వదిలిపెడుతున్నది. మొత్తంగా ఏపీ కోసమే రేవంత్ సర్కార్.. కన్నెపల్లి పంపులను ఆన్‌చేయడం లేదని వారు ఆరోపించారు.

# బోర్‌వెల్ డ్రిల్లింగ్ పనుల్లో విషాదం

## కరెంట్ షాక్‌తోఓ నలుగురు కార్మికుల దుర్మరణం

**చెన్నై,**

తమిళనాడులో విషాద ఘటన చోటుచేసుకుంది. చెంగల్పట్టు జిల్లా మామల్లపురంలో బోర్‌వెల్ తవ్వకాల సమయంలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. శనివారం మామల్లపురం ఈస్ట్ కోస్ట్ రోడ్డులోని తమిళనాడు టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పెట్రోల్ బంక్ ఎదురుగా బోర్‌వెల్ డ్రిల్లింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ సమయంలో డ్రిల్లింగ్ యంత్రం సమీపంలోని విద్యుత్ లైన్‌కు తాకినట్లు సమాచారం. విద్యుత్ తీగలకు డ్రిల్లింగ్ యంత్రం తగలడంతో ఒక్కసారిగా కరెంట్ ప్రవహించింది. అక్కడే పనిచేస్తున్న నలుగురు కార్మికులు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు, సహాయక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. మృతుల వివరాలను సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ ఘటనకి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందించి, అవసరమైన సహాయక చర్యలు చేపడుతున్నారు.

# రోడ్డు ప్రమాద ఘటనలో మరో ఇద్దరు కూలీల మృతి

**రాజన్న సిరిసిల్ల,**

వేములవాడ మండలం అనుపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో ఇద్దరు మృతిచెందారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అర్చన, రంజీ ప్రభాకర్ అనే ఇద్దరు కూలీలు మరణించారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య మూడుకు చేరింది. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా పూణెళి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం ఇటీవల తెలంగాణకు వచ్చారు. కరీంనగర్ జిల్లా బోయినపల్లి మండలంలోని జెగ్గారావుప్లలె వద్ద కొదురుపాకకు చెందిన కాంట్రాక్టర్ ద్వారా ఇక్కడ వరినాట్లకు కూలీలుగా వెళ్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం నాడు తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్‌లో వరి నాట్లు వేసేందుకు 17 మంది మహిళలు, ఆరుగురు పురుషులు వెళ్లారు. నాట్లు ముగించుకుని సాయంత్రం డ్రైవర్‌తో సహా మొత్తం 24 మంది టాటా ఏస్ వాహనంలో తిరుగు ప్రయాణమయ్యారు. వారు అనుపురం వద్దకు చేరుకోగానే వెనుక నుంచి ఆర్టీసీ అ÷–దదె వాహనం ఢీకొట్టింది. దీంతో ఆటో దాదాపు పది అడుగుల దూరంలోకి ఎగిరిపడి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న వాసుదేవ్ (35) కూలీ అక్కడికక్కడే మృతిచెందాడు. డ్రైవర్‌తో పాటు 23 మందదికి తీవ్ర గాయాలయ్యాయయి. వారిని హుటాహుటిన వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఇందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉండగా.. అర్చన, రంజీ ప్రభాకర్ అనే ఇద్దరిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు.

# ఒకే కాన్పులో నలుగురు పిల్లల జననం

## తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాల వెల్లడి

**జయపుర,**

రాజస్థాన్ లోని ఝులావర్ లో ఒక అరుదైన ఘటన చోటుచేసుకుంది. 25 ఏళ్ల ఓ మహిళ ఒకే ప్రసవంలో నలుగురు శిశువులకు జన్మనిచ్చింది. వారిలో ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగబిడ్డ ఉన్నారు. శిశువులు నెలలు నిండకుండానే జన్మించడం, బరువు కూడా తక్కువగా ఉండటంతో వారిని ప్రస్తుతం నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో ఉంచి వైద్యులు ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. ఝులావర్ నగరంలోని భోయ్ మొహల్లా నివాసితులైన జ్యోతి కశ్యప్ (25), అరుణ్ కశ్యప్ దంపతులకు ఇప్పటికే ఒక సంతానం ఉంది. రెండో ప్రసవం కోసం ఆమె స్థానిక ప్రభుత్వ హీరా కున్వర్ బా మహిళా ఆసుపత్రిలో చేరారు. బుధవారం ఉదయం వైద్యులు ఆమెకు సిజేరియన్ నిర్వహించగా నలుగురు శిశువులు జన్మించారు. సుమారు 29 వారాలకే ప్రసవం జరగడంతో శిశువులు కేవలం 1.1 కిలోల నుంచి 1.2 కిలోల బరువు మాత్రమే ఉన్నారు. సాధారణంగా పూర్తి నెలలు నిండిన శిశువులు 2.5 కిలోల బరువు ఉంటారని, అయితే ఈ శిశువుల ఊపిరితిత్తులు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో వారికి శ్వాస అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వైద్యులు వెల్లడించారు. తన వృత్తి జీవితంలో ఒకే ప్రసవంలో నలుగురు శిశువులు జన్మించడం చూడటం ఇదే మొదటిసారని డాక్టర్ విశాల్ పేర్కొన్నారు. సాధారణంగా ప్రతి 24,000 ప్రసవాల్లో ఒకరికి మాత్రమే ఇలా జరిగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తల్లి జ్యోతి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆమెను గైనకాలజీ వార్డుకు తరలించినట్లు వైద్యులు తెలిపారు. శిశువుల్లో ఒకరి ఆరోగ్యం స్వల్పంగా మెరుగుపడగా మిగిలిన ముగ్గురి పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు. ఈ పరిణామంపై తండ్రి అరుణ్ కశ్యప్ హర్షం వ్యక్తంచేశారు. తాను ఒక కుమార్తె పుడుతుందని ఆశించాను. కానీ దేవుడు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడిని ప్రసాదించాడు. దైవ నిర్ణయం ఏదైనా తమకు సంతోషమేనని ఆయన పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్ భుజానికి శస్త్ర చికిత్స

## ముంబైలో ప్రఖ్యా వైద్యుల సమక్షంలో ఆపరేషన్

## ప్రకటన విడుదల చేసిన డిప్యూటీ సిఎం కార్యాలయం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శనివారం ముంబైలోని ఓ ఆస్పత్రిలో భుజానికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ప్రపంచ ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ దిన్‌షా పార్థీవాలా నేతృత్వంలోని వైద్యుల బృందం ఈ శస్త్రచికిత్సను నిర్వహించారని తెలిపారు. పవన్ కళ్యాణ్‌కు రెండు భుజాల్లోనూ తీవ్రమైన రొటేటర్ కఫ్ గాయాలు ఉన్నట్లు నిర్ధారించారని చెప్పారు. రొటేటర్ కఫ్ చిరగడంతో పాటు, ఆయన కుడి భుజంలో అవల్షన్ ఫ్రాక్చర్ ఏర్పడటంతో ఓ పెద్ద శస్త్రచికిత్స అవసరమైందని అన్నారు. ఆయన కుడి భుజానికి చేసిన ఈ శస్త్రచికిత్స సుమారు మూడున్నర గంటల పాటు కొనసాగించారని.. ఈ సర్జరీ విజయవంతంగా పూర్తయిందని అధికారులు తెలిపారు. పవన్ కళ్యాణ్‌ను ఆపరేషన్ అనంతరం రికవరీ గదికి తరలించారని అధికారులు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి అనస్థీషియా ప్రభావం నుంచి బాగా కోలుకుంటున్నారని చెప్పారు. చికిత్స అందిస్తున్న వైద్య బృందం నిశిత పర్యవేక్షణలో డిప్యూటీ సీఎం ఉన్నారని వెల్లడించారు. వీలైనంత త్వరగా శస్త్రచికిత్స చేయించుకోవాలని వైద్య నిపుణులు సలహా ఇచ్చారని అన్నారు. ముందుగా తన అధికారిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని, పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స చేయించుకోవడానికి ముందే వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారని చెప్పారు. రెండు భుజాలకు ఒకేసారి శస్త్రచికిత్స చేయడంతో ఆపరేషన్ తర్వాత గణనీయమైన అసౌకర్యం, కదలిక పరిమితి ఏర్పడే అవకాశం ఉందని చెప్పారు. ఈ క్రమంలో వైద్య బృందం మొదట కుడి భుజానికి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించిందని డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ తగినంత కోలుకున్న తర్వాత ఎడమ భుజానికి శస్త్రచికిత్స చేయాలని ప్రణాళిక చేశారని అధికారులు తెలిపారు. ఆయన అవిశ్రాంత ప్రజా కార్యక్రమాలు, విస్తృత రాజకీయ పర్యటనలు, ఎన్నికల ప్రచారాలు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో నిరంతర సంభాషణల కారణంగా, 2016లో అయిన ఈ భుజం గాయాలు సంవత్సరాలు గడిచేకొద్దీ క్రమంగా తీవ్రమయ్యాయని వెల్లడించారు. నిరంతర నొప్పిని భరిస్తున్నప్పటికీ, ఉప ముఖ్యమంత్రి ఎలాంటి అంతరాయం లేకుండా తన అధికారిక బాధ్యతలను నిర్వర్తిస్తూ, ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటూనే ఉన్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ కోలుకోవడానికి సంబంధించిన మరిన్ని వివరాలు తగిన సమయంలో తెలియజేస్తామని డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# దేవాదాయ శాఖపై నేనెందుకు సమీక్షిస్తా

## నా అధికారలేంటో నాకు తెలియదా

## కొండా సురేఖ వ్యవహారంపై కడియం

**జనగామ,**

తాను ఎక్కడా దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షలు చేయడం కానీ, మంత్రి కొండా సురేఖ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కానీ చేయలేదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. జిల్లా వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారంటూ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఏఐసీసీకి మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. 'నేను ఏ తప్పూ చేయలేదు.. వివరణ ఎందుకు ఇస్తా' అని అన్నారు. ప్రోటోకాల్‌కు లోబడే పనిచేస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని పలు ఆలయాల సమస్యలపై సంబంధిత శాఖ అధికారులు, ఆలయ చైర్మన్లను కలిశానని చెప్పారు. అధికారులతో ఎలాంటి సమీక్ష నిర్వహించలేదని, సమస్యలు మాత్రమే విన్నవించినట్లు వివరించారు. దేవదాయ శాఖలో నిధులు లేవంటే... నియోజకవర్గం లోని ఆలయాల సమస్యల పరిష్కారానికి ఎస్టిమేషన్‌లను మాత్రమే కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆ శాఖపై సమీక్ష నిర్వహించే హక్కు తనకు లేదని తెలుసన్నారు. ఇదంతా అవగాహన లోపంతోనే జరుగు తోందన్నారు. కొందరు కొత్త అలవాట్లు నేర్చుకున్నారని.. కాంట్రవర్సీ క్రియేట్ చేస్తూ ప్రజల మధ్యలో ఉండాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం.. మంత్రులను అవసరమైతే ముఖ్యమంత్రిని కూడా కలుస్తానని చెప్పారు. ఆలయాల సమస్యల పరిష్కారం కోసం మాత్రమే కమిషనర్‌ను కలిసినట్లు కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

# ముగిసిన ప్రధాని మోడీ విదేశీ పర్యటన

**ఆక్లాండ్**

ప్రధాని నరేంద్ర మోదీ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో వారం రోజుల చరిత్రాత్మక పర్యటనను శనివారం విజయవంతంగా ముగించుకుని భారత్‌కు తిరుగు పయనమయ్యారు. పర్యటన చివరి రోజైన ఇవాళ, దాదాపు 40 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌లో పర్యటించిన తొలి భారత ప్రధానిగా మోదీ సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఈ పర్యటనలో ఇరుదేశాల సంబంధాలను 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుతూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలికేందుకు న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ స్వయంగా విమానాశ్రయానికి రావడం విశేషం. దీనిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ.. 'ఈ పర్యటన ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేసింది. భాగస్వామ్యాలను దృఢపరిచింది. ఉమ్మడి భవిష్యత్తుకు పునాది వేసింది' అని పేర్కొంది.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

## వైపరీత్యానికి తోడైన వైఫల్యం

పశ్చిమ కనుమల్లో దాదాపు 56 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతం. ఈ విస్తీర్ణం దాదాపు ఆరు రాష్ట్రాలకు విస్తరించింది. ఇందులో కేరళ లోని 9993.7 చదరపు కిలోమీటర్లు, మహారాష్ట్రలోని 17,340, కర్ణాటకలోని 20,668, తమిళనాడులోని 6914, గోవాలోని 1461, గుజరాత్‌లోని 449 చదరపు కిలోమీటర్లు పర్యావరణ సున్నిత ప్రాంతం పరిధిలోకి వస్తాయి. ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలే. రోడ్లు, రైల్వేనిర్మాణాలు, వంతెనలు ఇలా ఎలాంటి అభివృద్ధి ప్రాజెక్టులు నిర్మించాలనుకున్నా ముందుగా భౌగోళిక పరిస్థితుల పరిశీలనతోపాటు పర్యావరణానికి నష్టం జరగకుండా, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా పక్కా ప్రణాళికలు రూపొందించడం తప్పనిసరి. ఈ నేపథ్యంలో జులై 7న వాయనాడ్ జిల్లాలో కుండపోత వర్షాలకు కొండచరియలు విరిగిపడి మరోసారి ఘోర ప్రమాదం సంభవించింది. మెప్పాడి సమీపంలోని కల్లాడి వద్ద వాయనాడ్ కోజికోడ్ సొరంగ మార్గ నిర్మాణ స్థలంలో బురద, భారీ బండరాళ్లు విరిగిపడటంతో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఒకరు గల్లంతయ్యారు. ప్రస్తుతం ఆ శిథిలాలను తొలగించే పనులు జరుగుతున్నాయి. మెప్పాడి పంచాయతీ సముద్ర మట్టానికి సుమారు 7000 అడుగుల ఎత్తులో ఉంటుంది. తీవ్రమైన వాతావరణ మార్పుల ఆధారిత విపత్తులను తరచుగా ఎదుర్కొంటోంది. 2018లో భారీ వర్షాలకు మెప్పాడిలోని పుతుమల ప్రాంతం లో భారీగా కొండచరియలు విరిగిపడి 15మంది ప్రాణాలు కోల్పోగా, కేరళ రాష్ట్రం మొత్తం మీద 483 మంది మృతి చెందారు. అలాగే 2024 జులై 30న వాయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి దాదాపు 373మంది ప్రాణాలు కోల్పోయారు. ఓ అందమైన అధ్యాయం భౌగోళికంగా ఇంత ప్రమాదకరమైన ప్రాంతంలో కోజికోడ్ నుండి వాయనాడ్ (మెప్పాడి)వరకు దాదాపు రూ. 2100 కోట్ల వ్యయంతో 8.73 కి.మీ పొడవైన సొరంగం మార్గం నిర్మిస్తుండడం పర్యావరణవేత్తలకు మింగుడు పడడం లేదు. కొండచరియలు విరిగిపడే ప్రమాదాలు తరచుగా ఉండే ఈ ప్రాంతంలో ఈ సొరంగ మార్గ నిర్మాణాన్ని ముందునుండీ పర్యావరణవేత్తలు వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టును సమర్థించింది. వాయనాడ్ ప్రజలకు అత్యవసర వైద్యం కోసం లేదా ఇతర అవసరాలకోసం కోజికోడ్ వంటి నగరాలకు వెళ్లాలంటే చాలా కష్టమవుతోందని, అందువల్లనే వేగంగా ప్రయాణించడానికి వీలుగా రోడ్డు సొరంగాల నిర్మాణాలను చేపట్టినట్టు వెల్లడించింది. ఈ ప్రాజెక్టుకు పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ మంజూరు చేసిన అనుమతిని సవాలు చేస్తూ వాయనాడ్ ప్రకృతి సంరక్షణ సమితితో సహా ఇతర పిటిషన్ దారులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా నిపుణుల కమిటీలు అన్నీ పరిశీలించాకే అనుమతులు వచ్చాయని, కాబట్టి జాతీయ ప్రాముఖ్యతగల ఈ ప్రాజెక్టును తాము ఆపలేమని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. పాలిటిక్స్‌కు పద్ధతి నేర్పుతున్న దళపతి ాూఎజవతీఅంవఎవత్ అయితే ఇతర భారీ విపత్తుల మాదిరిగానే ఇది కూడా అనేక వైఫల్యాల వల్లనే సంభవించినట్టు కనిపిస్తోంది. కొంకణ్ రైల్వేస్ కాంట్రాక్టర్ తరపున ఈ సొరంగ నిర్మాణ పనులు చేస్తున్న ప్రైవేట్ కంపెనీ నిర్లక్షం వల్లనే ఈసారి ప్రమాదం జరిగిందని కేరళ ప్రజా పనుల శాఖ వేలెత్తి చూపిస్తోంది. సొరంగం తవ్వకాలలో వచ్చిన మట్టిని, వ్యర్థాలను వర్షాలు కురిసే లోగా తొలగించాలని జూన్ 20 వరకు గడువు నిర్ణయించినా సదరు కంపెనీ పట్టించుకోలేదని ఆరోపించింది. దీనిపై విచారణ జరిపి కాంట్రాక్ట్ సంస్థ నిర్లక్షమే ప్రమాదానికి దారి తీసిందని స్పష్టం చేసింది. అయితే కంపెనీ పాత పద్ధతుల ప్రకారం ఆ ప్రాంతంలో కురిసే వర్షపాతం, కొండచరియలు విరిగిపడడం వల్ల భూమి ఎంతవరకు కోతకు గురవుతుందో ఇవన్నీ వివరాలను సేకరించినా ప్రమాదం తప్పలేదు.

# రైతు బజారు వద్ద ట్రాఫిక్‌కు చెక్

## రోడ్డు ఆక్రమణల తొలగింపు.. అంబులెన్స్‌లు, వాహనదారులకు ఊరట


**అర్జున్ సమాచారం జులై 13జగిత్యాల ప్రతినిధి ::**

జగిత్యాల పట్టణంలోని రైతు బజార్ ఎదుట రహదారిపై కూరగాయల విక్రయాలు జరగడం వల్ల నెలకొన్న తీవ్ర ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం సోమవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. రైతు బజార్ ముందు రహదారిపై రైతులు, వ్యాపారులు కూరగాయలు విక్రయించడంతో విద్యానగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలకు వెళ్లే అంబులెన్స్‌లు, ఆసుపత్రులకు చేరుకునే రోగులు, ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించిన ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం సంఘటనా స్థలాన్ని పరిశీలించి, వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, మున్సిపల్ సిబ్బందితో కలిసి రహదారిపై వ్యాపారం చేస్తున్న రైతులతో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రైతు బజార్ ఆవరణలోనే కూరగాయల విక్రయాలు నిర్వహించాలని వారికి అవగాహన కల్పించి, లోపలికి తరలించే చర్యలు చేపట్టారు. దీంతో రైతు బజార్ ముందు రహదారిపై ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, విద్యానగర్ వైపు వాహనాల రాకపోకలు సజావుగా కొనసాగాయి. అత్యవసర సేవల కోసం వెళ్లే అంబులెన్స్‌లకు ఎలాంటి ఆటంకం లేకుండా మార్గం అందుబాటులోకి రావడంతో పాటు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు, ప్రజలు, ఇతర వాహనదారులు కూడా ఊరట పొందారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ట్రాఫిక్ పోలీసులతో కలిసి రహదారిని ఖాళీ చేయించి, రైతులకు రైతు బజార్‌లో కేటాయించిన స్థలాల్లోనే వ్యాపారం నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి మాట్లాడుతూ, "రైతుల ప్రయోజనాలను కాపాడుతూ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడటం అందరి బాధ్యత. నిజమైన రైతులకు రైతు బజార్‌లో సక్రమంగా స్థలాలు కల్పించి, రహదారులపై వ్యాపారాలు జరగకుండా సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి" అని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టిన ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశాన్ని స్థానికులు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు కొనసాగించి రైతు బజార్ పరిసరాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రవీందర్ రావు, పీసీలు నరేందర్, నవీన్, మహేష్, హోం గార్డ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# ఆట






## తిలక్ వర్మ సరికొత్త ప్రపంచ రికార్డు

భారత క్రికెట్‌లో సరికొత్త శకం మొదలైంది. సీనియర్ల గైర్హాజరీలో యువ ఆటగాళ్లు మైదానంలో పరుగుల వరద పారిస్తూ సరికొత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంటున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో టీమిండియా యువ సంచలనం, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఈ తెలుగు కుర్రాడు చెలరేగి ఆడి సరికొత్త మైలురాయిని అందుకున్నాడు. టీ20 ఇంటర్నేషనల్స్ చరిత్రలో అత్యంత తక్కువ వయస్సులోనే 1500 పరుగుల మార్కును దాటిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా తిలక్ వర్మ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో అతడు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలను సైతం వెనక్కి నెట్టడం విశేషం.

## శ్రేయస్ అయ్యర్ పేరిట చెత్త రికార్డు

ఇండియా నయా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ కెరీర్ అత్యంత వరస్ట్ నోట్ తో స్టార్ట్ అయింది. అతని లీడర్‌షిప్ లో ఆడిన ఫస్ట్ మ్యాచ్ లో ఇండియా 34 రన్స్ తేడాతో ఐర్లాండ్ చేతిలో ఓడిపోయింది. అది ఏదో ఒక మ్యాచ్ లో జరిగిన పొరపాటు అనుకుంటే, రెండో మ్యాచ్ లోనూ ఐర్లాండ్ ఒక్క రన్ తేడాతో ఇండియాను ఓడించి అయ్యర్ సేనను 2-0 తో క్లీన్ స్వీప్ చేసి హిస్టారికల్ షాక్ ఇచ్చింది. ఆ తర్వాత ఇంగ్లాండ్‌తో జరగాల్సిన ఫస్ట్ టీ20 మ్యాచ్ వర్షం వల్ల కంప్లీట్‌గా వాషౌట్ అయింది. శనివారం జరిగిన సెండ్ టీ20 మ్యాచ్ లోనైనా ఫస్ట్ విక్టరీ కొట్టాలని అయ్యర్ చూసినప్పటికీ ఇంగ్లాండ్ 4 వికెట్ల తేడాతో ఇండియాను దారుణంగా దెబ్బకొట్టింది. ఈ ఓటమితో అయ్యర్ పేరిట ఒక అన్‌వాంటెడ్ వరస్ట్ రికార్డ్ నమోదైంది. ఇండియా తరఫున మూడు కంప్లీట్ మ్యాచులకు కెప్టెన్సీ చేసి ఒక్కటంటే ఒక్క మ్యాచ్ లోనూ విక్టరీ సాధించలేకపోయిన ఫస్ట్ ఇండియన్ కెప్టెన్ గా అయ్యర్ హిస్టరీ క్రియేట్ చేశాడు. ఈ మ్యాచ్ 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ మచ్-హైప్డ్ ఇంటర్నేషనల్ డెబ్యూతో ఎంతో గ్రాండ్ గా స్టార్ట్ అయింది. కానీ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన వరస్ట్ బౌలింగ్ తో పండగ వాతావరణాన్ని కంప్లీట్‌గా పాడుచేశాడు. మ్యాచ్ లో బిష్ణోయ్ వేసిన 17వ ఓవర్ లో ఏకంగా 29 రన్స్ సమర్పించుకుని మ్యాచ్ ను ఇంగ్లాండ్ చేతుల్లో పెట్టాడు. ఆ ఓవర్ ఫస్ట్ రెండు బంతులనూ బిష్ణోయ్ నో బాల్స్ వేసి భారీ బ్లండర్ చేశాడు. టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ ఓటమికి పగ తీర్చుకోవాలని చూస్తున్న ఇంగ్లాండ్ 22 ఏళ్ల యంగ్ ఆల్‌రౌండర్ జాకబ్ బెథెల్ (46 బంతుల్లో 76 నాటౌట్) ఈ లక్కీ ఛాన్స్ ను పక్కాగా యూజ్ చేసుకుని మూడు భారీ సిక్సర్లు బాదాడు. దీంతో 191 రన్స్ ఛేజింగ్‌ను ఇంగ్లాండ్ మరో ఓవర్ మిగిలి ఉండగానే చాలా ఈజీగా ఫినిష్ చేసి సిరీస్ లో 1-0 లీడ్ సాధించింది. నిజానికి ఇంగ్లాండ్ ఛేజింగ్ చాలా దారుణంగా స్టార్ట్ అయింది. ఇండియా స్పీడ్‌స్టర్ అర్ష్‌దీప్ సింగ్ ఫస్ట్ ఓవర్ లోనే ఓపెనర్లు ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ లను అవుట్ చేసి ఇండియాకు అదిరిపోయే బ్రేక్ త్రూ ఇచ్చాడు. కానీ ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. క్రీజులోకి వచ్చిన ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ కేవలం 15 బంతుల్లోనే 3 సిక్సర్లు, 2 ఫోర్లతో 39 రన్స్ చేసి అర్ష్‌దీప్ సింగ్ ఓవర్ లోనే 27 రన్స్ పిండుకుని కౌంటర్ అటాక్ స్టార్ట్ చేశాడు. అక్షర్ పటేల్ బౌలింగ్ లో బ్రూక్ లెగ్ సైడ్ లో ఇషాన్ కిషన్ కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయినప్పటికీ, అప్పటికే అతను ఇంగ్లాండ్ విక్టరీకి కావలసిన సాలిడ్ ఫౌండేషన్ (పునాది) సెట్ చేశాడు. ఆ తర్వాత బెథెల్ తో జాయిన్ అయిన టామ్ బాంటన్ (32 బంతుల్లో 39 రన్స్) ఫోర్త్ వికెట్ కు ఏకంగా 67 రన్స్ క్రూషియల్ పార్ట్‌నర్‌షిప్ బిల్డ్ చేశారు. ఈ ఇద్దరూ ఇండియన్ స్పిన్నర్లను చాలా ఈజీగా హ్యాండిల్ చేశారు. ఇంగ్లాండ్ స్పిన్నర్లతో పోలిస్తే ఇండియా మెయిన్ స్పిన్నర్లు రవి బిష్ణోయ్ (4 ఓవర్లలో 0/60), వరుణ్ చక్రవర్తి (4 ఓవర్లలో 1/37) లు పిచ్ నుంచి ఎలాంటి సపోర్ట్ రాబట్టలేకపోయారు. ఇంగ్లీష్ స్పిన్నర్లు బాల్ ను గాల్లో స్లోగా వేసి వికెట్లు తీస్తే, మనవాళ్లు మాత్రం ధారాళంగా రన్స్ సమర్పించుకున్నారు. ఇండియా బౌలింగ్ లో కేవలం అక్షర్ పటేల్ (4 ఓవర్లలో 1/19) ఒక్కడే ఎకనామికల్ గా బౌలింగ్ చేసి వన్ మ్యాన్ షో చూపించినా లాభం లేకపోయింది. ఇక మంగళవారం జరిగే మూడో టీ20లోనైనా గెలిచి, సిరీస్ సమం చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. లేకపోతే సిరీస్ గెలిచే అవకాశం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.






## విద్యార్థుల్లో క్రీడా అవగాహన పెంపే లక్ష్యం

### మంథని బాలికల పాఠశాలలో 'స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్' కార్యక్రమం

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13:**

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మంథని ప్రభుత్వ బాలికల ఉన్నత



పాఠశాలలో 'స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాస్కెట్‌బాల్ కోచ్ విశాల్, ఫుట్‌బాల్ కోచ్ రహీం, స్విమ్మింగ్ కోచ్ తిరుపతి, ఫిజియో రాహుల్, సీనియర్ క్రీడాకారుడు అభిషేక్ విద్యార్థులకు వార్మప్, కూలింగ్ వ్యాయామాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే క్రీడాకారులు గాయాల బారిన పడకుండా పాటించాల్సిన జాగ్రత్తలు, సరైన వ్యాయామ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ఎ. సురేష్, జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, పీడీలు, శారీరక విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని క్రీడా నిపుణుల సూచనలు తెలుసుకున్నారు.

## అనారోగ్య బాధితుడికి రూ.1.20 లక్షల వైద్య సహాయం

### సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్‌వోసీ మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13:**



ముత్తారం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కోట విక్కికి అనారోగ్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 1.20 లక్షల ఎల్‌వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైనట్లు వెల్లడించారు. కోట విక్కి ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్య ఖర్చుల కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి విషయం తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 1.20 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించి, హైదరాబాద్‌లోని తన శిబిర కార్యాలయం ద్వారా బాధిత కుటుంబానికి అందజేయించారు. మంత్రి చొరవతో సకాలంలో వైద్య సహాయం అందడంతో కోట విక్కి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి అందించిన సహాయం తమ కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.

## గురుకుల పేరెంట్స్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన పెర్క శ్యామ్

### విద్యార్థుల అభివృద్ధికిసమిష్టిగా కృషి చేయాలని పిలుపు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 13:**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల పేరెంట్స్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బందెల రాజశేఖర్‌ను టీపీసీసీ నాయకుడు పెర్క శ్యామ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ, ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 640 మంది విద్యార్థులు చదువుతున్న ఈ విద్యాసంస్థ అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతి, సంక్షేమం కోసం పేరెంట్స్ కమిటీ సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ధార మధు, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొల్లి స్వామి, పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షుడు లంకదాసరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి గుండేటి శ్రీనివాస్, కార్యదర్శి పానుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి అద్దె వాహనాల డ్రైవర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### యాజమాన్యం శ్రమ దోపిడీని ప్రోత్సహిస్తోందని ఏఐటియుసి ఆరోపణ




**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13:**

సింగరేణి ఆర్జీ--1 ఏరియాలో అద్దె వాహనాలపై పనిచేస్తున్న డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ--1 అధ్యక్షుడు ఎం.ఎ. గౌస్ డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించిన అద్దె వాహనాల డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డ్రైవర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా వారి వేతనాల నుంచి పీఎఫ్ పేరుతో అక్రమంగా కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. అద్దె వాహనాల యజమానులకు సింగరేణి యాజమాన్యం వత్తాసు పలుకుతూ డ్రైవర్లకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. టెండర్ నిబంధనల ప్రకారం 12 గంటల విధులకు నెలకు రూ. 34 వేల, 8 గంటల విధులకు రూ. 23 వేల వేతనం చెల్లించాల్సి ఉండగా, యజమానులు వరుసగా రూ. 18 వేల, రూ. 15 వేల మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా 12 గంటల విధుల్లో ఉన్న వారి నుంచి రూ. 4 వేల, 8 గంటల విధుల్లో ఉన్న వారి నుంచి రూ. 3 వేల చొప్పున సీఎంపీఎఫ్ పేరుతో అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. డ్రైవర్లకు చట్టబద్ధంగా లభించాల్సిన బోనస్, సెలవులు, యూనిఫాం, హెల్మెట్, షూస్, ఈఎస్ఐ కార్డులు, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కూడా కల్పించడం లేదని పేర్కొన్నారు. డ్రైవర్ల పేరుతో యాజమాన్యం నుంచి వచ్చే చెల్లింపులను వాహన యజమానులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశాలను ఇప్పటికే లేఖ ద్వారా సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్ నిబంధనల ప్రకారం పూర్తి వేతనాలు అమలు చేయాలని, అక్రమ పీఎఫ్ కోతలను నిలిపివేసి చట్టబద్ధంగా అమలు చేయాలని, బోనస్, సెలవులు, యూనిఫాం, హెల్మెట్, ఈఎస్ఐ, బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే డ్రైవర్లతో కలిసి ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## పన్నూర్ అంగన్వాడీలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

### చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు తల్లిదండ్రులు సహకరించాలి: సర్పంచ్ చిందం మహేష్



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13:**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా మందులు వేయించాలని సూచించారు. అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు చిన్నారులకు అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేయడంతో పాటు నులిపురుగుల నివారణ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు విజయ్, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజారు వద్ద ట్రాఫిక్ కు చెక్

**అర్జున్ సమాచారం జులై 13జగిత్యాల ప్రతినిధి ::**

రోడ్డు ఆక్రమణల తొలగింపు.. అంబులెన్స్‌లు, వాహనదారులకు ఊరట

జగిత్యాల పట్టణంలోని రైతు బజార్ ఎదుట రహదారిపై కూరగాయల విక్రయాలు జరగడం వల్ల నెలకొన్న తీవ్ర ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం సోమవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. రైతు బజార్ ముందు రహదారిపై రైతులు, వ్యాపారులు కూరగాయలు విక్రయించడంతో విద్యానగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలకు వెళ్లే అంబులెన్స్‌లు, ఆసుపత్రులకు చేరుకునే రోగులు, ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్పందించిన ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం సంఘటనా స్థలాన్ని పరిశీలించి, వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, మున్సిపల్ సిబ్బందితో కలిసి రహదారిపై వ్యాపారం చేస్తున్న రైతులతో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రైతు బజార్ ఆవరణలోనే కూరగాయల విక్రయాలు నిర్వహించాలని వారికి అవగాహన కల్పించి, లోపలికి తరలించే చర్యలు చేపట్టారు. దీంతో రైతు బజార్ ముందు రహదారిపై ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, విద్యానగర్ వైపు వాహనాల రాకపోకలు సజావుగా కొనసాగాయి. అత్యవసర సేవల కోసం వెళ్లే అంబులెన్స్‌లకు ఎలాంటి ఆటంకం లేకుండా మార్గం అందుబాటులోకి రావడంతో పాటు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు,



ప్రజలు, ఇతర వాహనదారులు కూడా ఊరట పొందారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ట్రాఫిక్ పోలీసులతో కలిసి రహదారిని ఖాళీ చేయించి, రైతులకు రైతు బజార్‌లో కేటాయించిన స్థలాల్లోనే వ్యాపారం నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి మాట్లాడుతూ, "రైతుల ప్రయోజనాలను కాపాడుతూ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడటం అందరి బాధ్యత. నిజమైన రైతులకు రైతు బజార్‌లో సక్రమంగా స్థలాలు కల్పించి, రహదారులపై వ్యాపారాలు జరగకుండా సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి" అని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టిన ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశాన్ని స్థానికులు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు కొనసాగించి రైతు బజార్ పరిసరాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రవీందర్ రావు, పీసీలు నరేందర్, నవీన్, మహేష్, హోం గార్డ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలి

నంగునూర్ మండల పరిధిలోని పాలమకుల లో ఓటరు సవరణ ఆన్లైన్ ఫారాల నమోదును ఎంపీడీవో లక్ష్మప్ప పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు తమ వివరాలు సక్రమంగా నమోదు చేయించుకోవాలన్నారు. సర్ ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. సర్ పకడ్బందీగా చేపట్టి ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలన్నారు. బీఎల్ఎలకు అసవరమైన సమాచారం అందించాలని సూచించారు. గ్రామంలో ఇప్పటివరకు 70% సర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి పి ఓ మమత, గ్రామపంచాయతీ సెక్రటరీ ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, బి ఆర్ స్ సీనియర్ నాయకులు చామంతుల కనకరాజు, శ్రీనివాస్, గంగుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హైమావతి

జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా ప్రగతి, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్ల పరిసరాల్లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, వారానికి కనీసం ఒకసారి ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. శానిటేషన్ డ్రైవ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, స్పెషల్ ఆఫీసర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు హాస్టళ్లు, పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. వనమహోత్సవం కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి శాఖ తప్పనిసరిగా పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గతంలో ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటిన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొంటూ, ఈ ఏడాది కూడా ప్రతి ఉద్యోగి ఒక మొక్కను నాటేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. అలాగే విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో ప్రకృతి, పోషకాహారంపై అవగాహన పెంపొందించాలని సూచించారు. అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ అందేలా ప్రత్యేక నమోదు కార్యక్రమం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు యూనిఫాంలు సకాలంలో అందేలా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భవ్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రపంచ జనాభా దినోత్సవం

జనాభా నియంత్రణతో సహజ వనరుల సంరక్షణ సాధ్యమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా తంగళ్లపల్లి మండలం నేరెళ్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పిల్లలకు సరైన అంతరం ఉంటే కుటుంబాలు ఆరోగ్యంగా మరియు నైపుణ్యంతో ఉంటాయి అనే నినాదంతోకార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశం మన భారత దేశమని తెలిపారు. విస్తీర్ణంలో ఏడో స్థానంలో ఉన్నామని వెల్లడించారు. యువత అత్యధికంగా ఉన్న దేశం మనదేనని వివరించారు. వారికి అన్ని వనరులు సమకూర్చాల్సి ఉంటుందని తెలిపారు. జనాభా నియంత్రణతో సహజ వనరుల పై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వనరుల సంరక్షణతో భవిష్యత్ తరాలకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అవగాహన శిబిరాలు నిర్వహించి,కుటుంబ నియంత్రణతో లాభాలు, పరిశుభ్రత, వ్యాధుల పై వివరించాలని తెలిపారు. చిన్న కుటుంబాలతో పిల్లల వైద్యం, విద్య ఇతర వసతులు సమకూర్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్, సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# రాజాపూర్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

## చిన్నారులకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13:**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండాజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమరయ్య, ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, ఆశా కార్యకర్త పొట్ల సంధ్య సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, పేగు పురుగుల నివారణకు ఆల్బెండాజోల్ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి చిన్నారికి ఈ మాత్రలు అందేలా తల్లిదండ్రులు సహకరించాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దాసరపు కిరణ్, అంగన్‌వాడీ టీచర్ ఉగ్గె మంగ, ఆయా పొట్ల సుధారాణి, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కల్వచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నేషనల్ డీ-వార్మింగ్ డే

## విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేసిన సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13**

: రామగిరి మండలం కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నేషనల్ డీ-వార్మింగ్ డే సందర్భంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డీ-వార్మింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేసి వేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మాట్లాడుతూ, పిల్లల్లో పేగు పురుగుల నివారణతో పాటు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు ఆల్బెండాజోల్ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న నేషనల్ డీ-వార్మింగ్ డే కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి, ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన పిల్లలే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, ఉపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ వైద్యుడు దేవేందర్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రామగుండం కమిషనరేట్‌కు కీర్తి తెచ్చిన శ్రీలతకు ఘన సన్మానం

## పోలీస్ కమిషనరేట్‌కు పేరు తేవడం హర్షణీయం: సీపీ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13: రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావడం హర్షణీయమని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఇటీవల మల్కాజిగిరి పరిధిలో నిర్వహించిన తెలంగాణ పోలీస్ మీట్ క్రీడా పోటీల్లో మూడు పతకాలు సాధించిన పోలీసు అధికారి కూరపాటి శ్రీలతను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్



కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ కె. శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గతంలో హర్యానాలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో కూడా శ్రీలత పతకాలు సాధించారని గుర్తు చేశారు. ఇప్పుడు తెలంగాణ పోలీస్ మీట్‌లో మరోసారి ప్రతిభ చాటుతూ కాళేశ్వరం జోన్‌తో పాటు రామగుండం కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీలత విజయాలు కమిషనరేట్‌లోని ఇతర పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.




# భీమారం కస్తూర్బా స్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం





## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన సర్పంచ్ ఉస్కమల్ల విజయలక్ష్మి

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, జూలై 13**

భీమారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమారం గ్రామ సర్పంచ్ శ్రీమతి ఉస్కమల్ల విజయలక్ష్మి పున్నంచంద్ హాజరై, విద్యార్థినులకు స్వయంగా నులిపురుగుల నివారణ టాబ్లెట్లను వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లల్లో నులిపురుగుల వల్ల తీవ్ర ఆరోగ్య నష్టం వాటిల్లుతుందని, ఇది రక్తహీనతకు, శారీరక ఎదుగుదల లోపించడానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తినే ముందు, విసర్జన అనంతరం చేతులను శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఇలాంటి వ్యాధులను సులభంగా నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం, పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అవగాహన కల్పించినందుకు గాను సర్పంచ్ ఉస్కమల్ల విజయలక్ష్మి ని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు ఏసు, కోమలి నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, స్థానిక ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ క్రీడల్లో కాళేశ్వరం జోన్‌కు 48 పతకాలు

## ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం: సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13:**

5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో కాళేశ్వరం జోన్ 48 పతకాలు సాధించడం గర్వకారణమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని





పేర్కొన్నారు.మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026, క్లస్టర్--ఏ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జట్టు సమన్వయం, పరస్పర సహకారం, క్రమశిక్షణ, నిరంతర సాధన వల్లే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. పోలీస్ విధుల్లో శారీరక దారుఢ్యంతో పాటు జట్టు భావన ఎంతో అవసరమని, క్రీడలు ఈ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.క్రీడల్లో విజయం సాధించిన ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది శాఖకు గర్వకారణమని పేర్కొన్న సీపీ, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటుతూ శాఖకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలకు సమయం కేటాయించే పోలీసు సిబ్బందికి శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ పోటీల్లో కాళేశ్వరం జోన్ నుంచి 51 మంది క్రీడాకారులు పాల్గొనగా, 31 మంది మొత్తం 48 పతకాలు సాధించారు. వాటిలో 8 బంగారు, 16 వెండి, 24 కాంస్య పతకాలు ఉన్నాయి. పతక విజేతల్లో రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన నలుగురు, ములుగు జిల్లా నుంచి ముగ్గురు, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుంచి తొమ్మిది మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 15 మంది ఉన్నారు.కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, జూన్ సూపరింటెండెంట్ సందీప్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, శేఖర్, రమేష్, కాసిరామ్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రల పంపిణీ

## విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం -- మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13:**

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంథని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (కాలేజ్ గ్రౌండ్), ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రాంగణాల్లో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణలో ఉన్న పెద్ద చెట్టు కొమ్మలు విరిగే ప్రమాదం ఉందని ఉపాధ్యాయులు తెలియజేయగా, వాటిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి



చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శంకరమ్మ, మేరీ సపూర్ణ, డాక్టర్ విజయ్, ఎం. శ్రీనివాస్, శ్రావణి, శ్వేత, దామోదర్, ఆశా వర్కర్లు, జంబోజు సమ్మయ్య, లైశెట్టి రాజు, ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, భరత్ రెడ్డి, కొమురోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీసీఆర్టీ (నర్సింగ్) పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13:**

ముత్తారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న పీజీసీఆర్టీ (నర్సింగ్) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి తెలిపారు.ఈ నియామకాలకు బీఎస్సీ (నర్సింగ్) విద్యార్హతతో పాటు ఐదేళ్ల అనుభవం తప్పనిసరి. మొత్తం రెండు పీజీసీఆర్టీ (నర్సింగ్) పోస్టులు భర్తీ చేయనున్నారు.అభ్యర్థులు జూలై 13 నుంచి జూలై 15, 2026 వరకు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి కోరారు.

# జూలై 17న ఉద్యోగ మేళా

## ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ బ్రాడ్‌బ్యాండ్‌లో 54 ఉద్యోగాల భర్తీ

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13:**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జూలై 17న జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు.ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ బ్రాడ్‌బ్యాండ్ సంస్థలో మొత్తం 54 ఖాళీల భర్తీ కోసం ఈ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో 23 ఇంజనీర్ పోస్టులు, 23 వైర్‌మెన్ పోస్టులు, 8 సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి. ఎంపికైన అభ్యర్థులకు పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల



ప్రాంతాల్లో విధులు ఉంటాయని తెలిపారు.ఇంజనీర్ పోస్టులకు డిగ్రీ లేదా డిప్లొమా విద్యార్హతతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. వైర్‌మెన్ పోస్టులకు పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 34 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ, యువకులు అర్హులని వెల్లడించారు.ఆసక్తి గల అభ్యర్థులు జూలై 17న ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం మొదటి అంతస్తులోని 233వ గదికి అప్‌డేట్ చేసిన రెజ్యూమ్, విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు జిరాక్స్, అనుభవ ధ్రువపత్రం (ఉంటే)తో హాజరై పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 నంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు.

# మంథని అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి

## 90 అడుగుల రహదారి నిర్మాణంతో పట్టణానికి కొత్త రూపు: మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్


**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13:**

మంథని పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన మున్సిపల్ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా సోమవారం కూల్చివేత కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో బ్రిడ్జి నుంచి డిపో వరకు, డిపో నుంచి పోచమ్మవాడ లింక్ రోడ్డు వరకు ప్రజల సౌకర్యార్థం 90 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.రోడ్డు విస్తరణలో భాగంగా తమ భవనాలను స్వచ్ఛందంగా తొలగించేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ముస్కుల సురేందర్ రెడ్డి, ముస్కుల జనార్ధన్ రెడ్డిలను ఆయన అభినందించారు. పట్టణ అభివృద్ధి కోసం మిగిలిన



ప్రజలు కూడా ఇదే స్ఫూర్తితో సహకరించాలని కోరారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మాంసాహార మార్కెట్, స్మశానవాటికతో పాటు పలు అభివృద్ధి పనులను రానున్న పుష్కరాల నాటికి పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మంథని సమగ్ర అభివృద్ధికి ప్రజలందరూ మున్సిపాలిటీకి, పాలకవర్గానికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA



# మహాభారతం చదవండి.. కల్కి పార్ట్ 2 కోసం వెయిట్ చేయండి.. నాగ్ అశ్విన్ స్ట్రాంగ్ కౌంటర్!

పాన్ ఇండియా దర్శకుడు నాగ్ అశ్విన్ సాధారణంగా సోషల్ మీడియాలో వివాదాలకు దూరంగా ఉంటారు. అయితే తన బ్లాక్‌బస్టర్ చిత్రం కల్కి 2898 ఏడీ పై గత కొద్ది రోజులుగా వస్తున్న విమర్శల నేపథ్యంలో ఆయన తొలిసారి మౌనం వీడి స్పందించారు. ముఖ్యంగా అఖిల్ అక్కినేని నటించిన 'లెనిన్' సినిమా విడుదలైన తర్వాత మొదలైన పోలికలు, కర్ణుడి పాత్రపై వస్తున్న కామెంట్లకు నాగ్ అశ్విన్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. జూలై 10న విడుదలైన అఖిల్ అక్కినేని 'లెనిన్' సినిమా బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకెళ్తోంది. ఈ చిత్రంలో కన్నడ నటుడు ప్రమోద్ పంజు పోషించిన వసంత్ పాత్రకు ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు లభిస్తున్నాయి. ఆయన నటనను కొనియాడుతూ ఓ నెటిజన్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ంఆ పోస్ట్‌లో సిల్వర్ స్క్రీన్‌పై కర్ణుడి పాత్రను ఇలా చూపించాలి అని పేర్కొనడంతో, కొందరు నెటిజన్లు 'కల్కి 2898 ఏడీ'లో కర్ణుడి పాత్ర చిత్రీకరణపై విమర్శలు చేయడం ప్రారంభించారు. సినిమాలో కర్ణుడిని అతిగా గ్లోరిఫై చేశారని, మహాభారతంలోని అసలు కథకు భిన్నంగా కొన్ని అంశాలను చూపించారని సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. వివాదం రోజురోజుకూ పెరగడంతో, ఇంతకాలం స్పందించని నాగ్ అశ్విన్ ఎట్టకేలకు సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రముఖ ఆర్థికవేత్త, రచయిత వివేక్ దేబ్‌రాయ్ ఆంగ్లంలో అనువదించిన మహాభారతం పుస్తకంలోని ఒక పేజీని షేర్ చేస్తూ విమర్శలకు సమాధానం ఇచ్చారు.





# 'సారంగ దరియా'కు బాలయ్య చిన్న కుమార్తె స్టెప్పులు..

నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె, విశాఖపట్నం టీడీపీ ఎంపీ శ్రీభరత్ సతీమణి నందమూరి తేజస్విని మరోసారి తన డ్యాన్స్ టాలెంట్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. సినీ ఇండస్ట్రీకి దూరంగా ఉన్నప్పటికీ, అప్పుడప్పుడు తన డ్యాన్స్ వీడియోలతో నెటిజన్లను ఆకట్టుకుంటూ వస్తున్న ఆమె, తాజాగా చేసిన ఓ పెర్ఫార్మెన్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇటీవల ప్రముఖ కొరియోగ్రాఫర్ భాను మాస్టర్‌తో కలిసి డ్యాన్స్ చేసిన వీడియోతో వార్తల్లో నిలిచిన తేజస్విని, ఇప్పుడు మరోసారి తన స్టెప్పులతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈసారి నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన 'లవ్ స్టోరీ' సినిమాలోని సూపర్ హిట్ ఫోక్ సాంగ్ సారంగ దరియా కు ఆమె చేసిన డ్యాన్స్ సోషల్ మీడియాలో భారీగా ట్రెండ్ అవుతోంది.

# వినూత్న కథాంశంతో

నరేష్ ఆగస్త్య, డోనల్ బిష్ట్ జంటగా నటించిన చిత్రం 'ఎమ్ఆర్‌పీ-నీకెంత నాకెంత'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో శ్రవణ్ జేష్ఠ ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. శనివారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించిందని, వినూత్న కాన్సెప్ట్‌తో తెరకెక్కించిన ఈ సినిమా ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తుందని దర్శకనిర్మాత శ్రవణ్ జేష్ఠ తెలిపారు. ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందిన సినిమాలో భాగం కావడం ఆనందంగా ఉందని హీరో నరేష్ ఆగస్త్య అన్నారు. వెన్నెల కిషోర్, సుదర్శన్, రాజ్‌కుమార్, హర్షవర్ధన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజయ్ అరసాడ, నిర్మాణం, దర్శకత్వం: శ్రవణ్ జేష్ఠ



# చోర శికామణులు

రామ్‌తేజ్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, నరేష్, సంపూర్ణేష్‌బాబు ముఖ్య తారలుగా తెరకెక్కుతున్న యాక్షన్ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'చోర శికామణులు'. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం ఆనంద్ కూర్మా. బానూరు నాగరాజు నిర్మాత. ఈ చిత్రం ప్రారంభోత్సవం ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. నిర్మాతలు వి.దామోదరప్రసాద్, టి.ప్రసన్నకుమార్, ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన కలిసి స్క్రిప్ట్‌ని దర్శకునికి అందించారు. ముహూర్తపు సన్నివేశానికి త్రినాథరావు నక్కిన గౌరవ దర్శకత్వం వహించారు. ఈ నెల 25 నుంచి పాట చిత్రీకరణతో రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: ఆనంద్ రాజవిక్రమ్.

# ఓటీటీలోకి వస్తోన్న సమంత ఇండస్ట్రీ హిట్..

థియేటర్లలో సంచలన విజయాన్ని నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించిన టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నటించిన 'మా ఇంటి బంగారం' ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. కుటుంబ కథకు యాక్షన్, ఎమోషన్‌ను జోడించి రూపొందిన ఈ చిత్రం సమంత కెరీర్‌లోనే అత్యంత భారీ విజయాన్ని అందుకుంది. అంతేకాదు, తెలుగు హీరోయిన్లలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచి ప్రత్యేక రికార్డు కూడా సొంతం చేసుకుంది. దర్శకురాలు నందిని రెడ్డితో సమంతకు ఇది వరుసగా మూడో సినిమా కావడం విశేషం. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌కు మంచి గుర్తింపు ఉండగా, 'మా ఇంటి బంగారం'తో ఆ హ్యాట్రిక్ విజయవంతంగా పూర్తైంది. కుటుంబ ప్రేక్షకులతో పాటు యువతను కూడా ఆకట్టుకున్న ఈ సినిమా విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది.







# ప్రేమ వేధింపులతో యువతి ఆత్మహత్య

**మంచిర్యాల. (అర్జున్ సమాచారం ప్రతినిధి )**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్లలో విషాదం నెలకొంది. ప్రేమ పేరుతో వెంకటేష్ అనే సింగరేణి ఉద్యోగి వేధింపులు భరించలేక మాధవి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వెంకటేష్పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి ఎదుట బంధువులు ఆందోళన కు దిగారు.

# జిల్లా ఆసుపత్రిలో నిలిచిన కిరణ చిత్ర సేవలు.

## రెండు యంత్రాలు పనిచేయక రోగుల అవస్థలు.. తాత్కాలిక కేంద్రంలో పరీక్షలు!



**అర్జున్ సమాచారం జులై 13 మంచిర్యాల ప్రతినిధి:**

మంచిర్యాల:జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో కిరణ చిత్ర యంత్రాలు పనిచేయకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన ఆసుపత్రిలో కిరణ చిత్ర సేవలు నిలిచిపోవడంతో ఇప్పటి వరకు మాతా--శిశు ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. తాజాగా అక్కడి యంత్రం కూడా పనిచేయకుండా పోవడంతో రోగులను తాత్కాలిక కేంద్రానికి తరలించి కిరణ చిత్ర పరీక్షలు చేస్తున్నారు. ఈ పరిస్థితితో ప్రమాదాలు, అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పరీక్షల కోసం ఒక కేంద్రం నుంచి మరో కేంద్రానికి వెళ్లాల్సి రావడంతో సమయం వృథా కావడంతో పాటు చికిత్స ఆలస్యమవుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న యంత్రాలను తక్షణమే మరమ్మతులు చేసి కిరణ చిత్ర సేవలను సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు, రోగుల బంధువులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బొగ్గు గని పెన్షన్‌దారులకు ప్రమాద బీమా కల్పించాలి.

## జాతీయీకృత బ్యాంకు ఎదుట విశ్రాంత ఉద్యోగుల ధర్నా!

## పదిహేను రోజుల్లో స్పష్టత ఇవ్వాలని వినతిపత్రం

**అర్జున్ సమాచారం జులై 13 మంచిర్యాల ప్రతినిధి:**

మంచిర్యాల:బొగ్గు గని పెన్షన్‌దారులకు ఇతర జాతీయీకృత బ్యాంకులో అమలులో ఉన్న తరహాలోనే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంకు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం శాఖ నిర్వాహకుడు గుల్షన్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రెండు నెలలుగా పలుమార్లు బ్యాంకు అధికారులను కలిసి బొగ్గు గని పెన్షన్‌దారులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరినా ఆశించిన స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర జాతీయీకృత బ్యాంకులో అమలవుతున్న విధానాన్ని యూనియన్ బ్యాంకు కూడా అమలు చేసి ఖాతాదారులైన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ప్రమాద బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై పదిహేను రోజుల్లో బ్యాంకు యాజమాన్యం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు. లేకపోతే సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి బ్యాంకు కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున





ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, ఉపాధ్యక్షులు గంగయ్య, రాంరెడ్డి, నాయకులు పోతురాజుల చంద్రయ్య, ఇరుకుళ్ల జనార్దన్, ఎన్నం శంకర్, జనార్దన్ స్వామి, శశాంక్ రావు, కృష్ణ, ఘటయ్య, కనిగంటి లచ్చయ్య, కాటం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో ముగిసిన 'హమ్ బంజార' టోర్నమెంట్:





**భీమారం(మంచిర్యాల),అర్జున్ సమాచారం, జులై 13:**

భీమారం మండల కేంద్రంలో గత 20 రోజులుగా ఉత్సాహభరితంగా సాగుతున్న 'హమ్ బంజార' క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నాడు ఘనంగా ముగిసింది. ఆర్.కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం నాడు అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, ఆర్.కె ఫౌండర్ భూక్య రాజ్ కుమార్ నాయక్ హాజరయ్యారు. ఉత్సాహంగా సాగిన ఫైనల్ పోరులో 'కుమార్ -11' జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. రన్నరప్‌గా 'ఎవర్ గ్రీన్' జట్టు నిలిచింది. విజేతగా నిలిచిన కుమార్-11 జట్టుకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రథమ బహుమతి రూ. 30,000/- నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. అలాగే రన్నరప్‌గా నిలిచిన ఎవర్ గ్రీన్ జట్టుకు ద్వితీయ బహుమతిగా రూ. 20,000/- నగదు పురస్కారాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని, ఆర్.కె ఫౌండేషన్ చేస్తున్న ఇలాంటి సేవా, క్రీడా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, లంబాడిపల్లి సర్పంచ్ మహేష్, సర్వంపేట సర్పంచ్ రాజేష్ నాయక్, లైవ్ అధ్యక్షులు గుగులోత్ సమ్మయ్య నాయక్, బాపు నాయక్, రాజ్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీటీసీ జలంపల్లి తిరుపతి, మాజీ ఎంపీటీసీ రాము , భూక్య రాజేష్ నాయక్, నవీన్, సారయ్య తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు, స్థానిక యువత పాల్గొన్నారు.

# హరిపురంలో చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు, అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫాంల పంపిణీ



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13:**

ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో సర్పంచ్ మెంగని సమత తిరుపతి అధ్యక్షతన ప్రీ ప్రైమరీ పాఠశాలలో చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రతతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు అవసరమని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్రీపెల్లి సరోజన, ఆశా కార్యకర్త జ్యోత్స్న, అంగన్‌వాడీ ఆయా అనుషతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను గ్రామస్తులు అభినందించారు.

# ఈశ్వరమ్మపై అనుచిత వ్యాఖ్యలు: శివచరణ్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

## కాంగ్రెస్ పదవి నుంచి సస్పెండ్ చేయాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి

## లేనిపక్షంలో గాంధీ భవన్ ముట్టడిస్తాం: గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్

**హైదరాబాద్,అర్జున్ సమాచారం, జులై 13**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ట్రస్టు బోర్డు సభ్యురాలిగా నియమితులైన యాదవుల పెద్దమ్మ, శ్రీమతి పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌పై యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఒక ప్రకటనలో శివచరణ్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ మాన్సురాబాద్ డివిజన్ పరిధిలో ఈశ్వరమ్మ నివాసం వద్ద జరిగిన సంఘీభావ కార్యక్రమంలో అశోక్ యాదవ్ మాట్లాడుతూ, "ఒక మహిళగా, యాదవ జాతికే పెద్దమ్మగా ఉన్న పోచబోయిన ఈశ్వరమ్మను కించపరిచే విధంగా మాట్లాడటం అత్యంత హేయమైన చర్య" అని మండిపడ్డారు. ఇలాంటి వైఖరి ఉన్న వ్యక్తుల వల్ల పార్టీకే చెడ్డపేరు వస్తుందని, కాబట్టి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పందించి, శివచరణ్ రెడ్డిని తక్షణమే కాంగ్రెస్ పార్టీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని ఆయన కోరారు. శివచరణ్ రెడ్డి గనుక తన వ్యాఖ్యలపై తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పకపోతే, రాష్ట్రంలోని గొల్ల కురుమలంతా ఏకమై పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించడంతో పాటు, శివచరణ్ రెడ్డి నివాసాన్ని మరియు హైదరాబాద్‌లోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం 'గాంధీ భవన్'ను ముట్టడిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం



వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు గుడిగే శ్రీనివాస్ యాదవ్, జాతీయ యాదవ కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పాల్గొన్నారు. అలాగే సంఘం నాయకులు జంగమన్న యాదవ్, సింహ యాదవ్, జక్కుల రామ్ యాదవ్, అయోధ్య యాదవ్, అంజన్న యాదవ్, రాజేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ ఎం.కె. రాజేష్, యాదవ సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు మేకల లలితక్క యాదవ్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, సంఘ సభ్యులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు

# చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

## జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం



**అర్జున్ సమాచారం జులై 13 మంచిర్యాల ప్రతినిధి:**

నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇందారం అంగన్వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్, ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ చిన్నారులకు మాత్రలు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా ఆరోగ్య శాఖ సూచనలను పాటించి చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు కళ్యాణి, ఆరోగ్య సిబ్బంది కృష్ణవేణి, భారతి, ఆశ కార్యకర్తలు పద్మ, భాగ్య పాల్గొన్నారు.

# చల్ గల్ గ్రామం లో భూమి పూజ

**అర్జున్ సమాచారం జులై 13 జగిత్యాల రూరల్ ప్రతినిధి ::**

ఎన్నాళ్లకు తేర.. కేంద్రియ విద్యాలయ భూమిపూజ.. నేడు ఒకే వేదికపై ఎంపీ అరవింద్ -- ఎమ్మెల్యే సంజయ్.. జగిత్యాల జిల్లాలో ఎంతోకాలంగా చర్చనీయాంశంగా మారిన కేంద్రియ విద్యాలయం ఏర్పాటుకు నేడు కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. చలగల్ గ్రామంలో కేంద్రియ విద్యాలయ భూమిపూజ కార్యక్రమం జరగనుండగా, ఈ కార్యక్రమానికి ఎంపీ ధర్మపురి అరవింద్, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. స్థలం కేటాయింపుపై నెలలుగా కొనసాగిన వివాదానికి నేటితో తెరపడనుండగా, గతంలో పరస్పరం విమర్శలు చేసుకున్న ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే సంజయ్ ఒకే వేదికపై కనిపించనుండటం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. కార్యక్రమం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చలగల్‌లో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ప్రజల్లోనూ ఈ భూమిపూజ కార్యక్రమంపై ఉత్కంఠ నెలకొంది.

# పరిశుభ్రతతోనే దోమల నియంత్రణ

## డ్రైనేజీల్లో బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ చల్లింపు

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13: రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని డ్రైనేజీల్లో నిల్వ ఉన్న నీటిపై దోమలు వృద్ధి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పరిశీలించి, వర్షాకాలంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రతి కుటుంబం తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని డ్రైనేజీలను శుభ్రపరుస్తూ బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ చల్లి దోమల నివారణ చర్యలను చేపట్టారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం కొనసాగిస్తామని గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.